ప్రజాశక్తి

Vol. 2, no. 29

(Feb. 1, 1947)

బెజవాడ, 1947

Record no. 683

Prajāśakti

Vol. 2, no. 29

(Feb. 1, 1947)

Bejavāḍa, 1947

Record no. 683

Regd. No. 4486

4 పేజీలు అణా

ప్రజాశక్తి

కమ్యూనిస్టు దిన పత్రిక

సంపుటి 2] బెజవాడ 1—2—47 శనివారం [సంచిక 29

హెబియస్ కార్పస్ నిరాకరణ

మద్రాసు, జనవరి 31

ఆర్డినెన్సు ప్రకటించబడిన వెంటనే - 22 రాత్రినుంచే, అమలులోకి వచ్చిందని విర్దయించి జస్టిస్ హాపెల్, బెల్‌గాబ్లు పోలీసుల అన్యాయపు అరెస్టుమీంద కోర్టు రక్షణ కోరుతూ కామ్రేడ్ తక్కి వెంకయ్య మొదలగు 14 మంది పెట్టుకొన్న హెబియస్ కార్పస్ దరఖాస్తులను త్రోసి పుచ్చారు. ఫెడరల్ కోర్టుకు అప్పీలు చేసుకోవడానికి అనుమతి కోరుతూ వారు పెట్టిన పిటీషను కూడా నిరాకరించారు.

3500 మంది విద్యార్థుల సమ్మె

బందరు విద్యార్థుల నిరాహార దీక్ష

బందరు, జనవరి 31

హిందూకాలేజీ విద్యార్థులు 3500 మంది సమ్మె కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంలో అరెస్టు చేయబడిన విద్యార్థులు 20 మంది జైలులో నిరాహార దీక్ష చేస్తున్నారు. 11 మంది విద్యార్థి కాంగ్రెసు విద్యార్థులు కాలేజీ ముందు [illegible] సాగిస్తున్నారు. [illegible] అనే విద్యార్థి చాల ప్రమాదస్థితిలో ఉన్నారు.

జమీందార్ల, మిరాశీదార్ల, జన్మీల కుట్రలకు దోహదం

రైతు - కార్మికోద్యమాలపై దాడి

బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు లొంగుబాటు

ఆర్డినెన్సును సమర్థించుతూ అసెంబ్లీలో ప్రకాశంగారి ఉపన్యాసం

మద్రాసు, జనవరి 30

నేడు మద్రాసు శాసనసభలో మద్రాసు గవర్నరు అమలు జరిపిన 'ప్రజారక్షణ ఆర్డినెన్సు'ను సమర్థించుతూ మద్రాసు ప్రధాని ప్రకాశంగారు ఒక ప్రకటన చేశారు. ఆ ఆర్డినెన్సును రద్దుచేయవలసినదంటూ కమ్యూనిస్టు సభ్యుడు కామ్రేడ్ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు తీర్మానం ప్రతిపాదించారు.

"ఈ ఆర్డినెన్సు ప్రజల క్షేమానికి భంగకరం. ఇది పౌరసత్వపు హక్కులను భంగపరుస్తుంది. పత్రికా స్వాతంత్ర్యాలను రద్దు చేస్తుంది. అందుచేత ఆ ఆర్డినెన్సును ఉపసంహరించుకోవాలి. అరెస్టు చేసినవారిని విడుదలచేయాలని గవర్నరును అడగమని ప్రభుత్వానికి ఈ సభవారు సలహా యిస్తున్నారు"—అని కామ్రేడ్ వెంకటేశ్వర్లు తీర్మానం పెట్టారు. దానిమీద చర్చ సోమవారానికి వాయిదా వేయబడింది. శాసనసభలో 'ఆర్డినెన్సు బిల్లురూపంగా వచ్చేవారం రాబోతుందని స్పీకర్ తెలియజేశారు.

ప్రధాని ప్రకటన

ప్రధాని 2 గంటలసేపు మాట్లాడారు. తమ ఉపన్యాసంలో ఇలా చెప్పారు:

"ఆర్డినెన్సు ప్రకటించబడింది. ఆ అధికారంతో కొన్ని చర్యలు తీసుకోవడం జరిగింది."

కామ్రేడ్ వెంకటేశ్వర్లు: "చర్యలు తీసుకొన్నది ఆర్డినెన్సు ప్రకటించినాకనా, అంతకు పూర్వమేనా?"

ప్రధాని: "ఈ రాష్ట్రంలో ఆర్డినెన్సులను ఉపయోగించడం అంత సంతోషకరమైన విషయం కాదు. కాని, పరిస్థితులంతటి తీవ్రం అయిపోతూండడంచేత తప్పిందికాదు. ఈ వేళ అధికారంలో ఉన్న మేమందరము, ఇటువంటి ఆర్డినెన్సులక్రింద అవస్థపడ్డ వాళ్ళమే. సాధారణ పరిస్థితులలో దానిని ఉపయోగించకూడదని ఎరుగుదుం.

ఇతర రాష్ట్రాలతో పోలిక

"1946 సెప్టెంబరులో భారతరక్షణచట్టం అంతరించినాక, రాష్ట్రప్రభుత్వాలు తమతమ రాష్ట్రాలలోని కల్లోలాలను అణచేందుకై ఇటువంటి ఆర్డినెన్సులనే చేసుకొన్నాయి. కాని ఈ రాష్ట్రప్రభుత్వం అటువంటిదేమీ చేయలేదు. దేశంలోని ఇతర ప్రాంతాల పరిస్థితులను చూసినవారు మద్రాసురాష్ట్రం వాటిమాదిరిగా మతకలహాల పాల్పడనందుకు సంతోషిస్తున్నారు. కాని మనకూ కల్లోలాలు తప్పలేదు. ప్రమాదంవస్తుందని తోచినప్పుడు కూడా ఓపికచూపాం. హత్యలు, చిత్రవధలు జరగకపోయినా మనరాష్ట్రంలో కొన్ని తీవ్రమైన ఘర్షణలు జరగకపోలేదు. ప్రజలను శాంతపరచడానికై మేము ఎంతో ఓర్పుతో పనిచేశాము. కాని కొంతమంది అల్లా శాంతపడరు. పరిస్థితులు విషమించాయి. ఇంక ఇప్పుడున్న ఘట్టంలో ఏ ప్రభుత్వమూ ఊరుకోగలగడం ఉచితంకాదు.

గోల్డెన్‌రాక్ కాల్పులు

"గోల్డెన్‌రాక్ సందర్భంలో కొన్ని విషయాలు సభ్యులకు ఎరుకపరచాను. అటు తర్వాతకూడా కమ్యూనిస్టులు ప్రజా సామాన్యంయొక్క హక్కులను నాశనం చేస్తున్నారు. ఇతరుల ఆస్తులు ఆక్రమిస్తున్నారు. ప్రభుత్వపు ఆస్తి, ప్రజల ఆస్తి తమదే అయినట్లు వ్యవహరిస్తున్నారు."

కామ్రేడ్ పిల్లలమర్రి:- అబద్ధం.

అబద్ధం అనే మాట ఉపయోగించరాదని కొంత చర్చ జరిగింది.

తర్వాత కామ్రేడ్ పిల్లలమర్రి తమ వాక్యం ఉపసంహరించుకొన్నారు.

ఉరి తీస్తారట!

ప్రధాని:- కమ్యూనిస్టులు అనేక ప్రదేశాలలో రైతాంగంతో కల్లోలాలు కలిగించి దౌర్జన్యాలు చేస్తున్నారు.

కామ్రేడ్ వెంకటేశ్వర్లు: అనేక చోట్ల కోర్టులలో కేసులపై విచారణ జరుగుతూ న్నప్పుడు ప్రధాని వాక్యాలు ముద్దాయీలకు నష్టం కలిగించవచ్చును."

కిల్లారి సుబ్బారావు: "వాళ్ళని ఉరి తీస్తారు. మరేం కంగారు పడకు."

ప్రధాని: రామనాథ్ జిల్లాలో వాత్రిఫ అనే చోట యజమానులకుగల హక్కులను లెక్కచేయకుండా రైతులు వందలు, వేలమంది వెళ్ళి భూములను ఆక్రమించుకున్నారు. ఈ విధంగా చాలా నెలలు జరిగింది. కమ్యూనిస్టుల మూలంగా వచ్చిన ఈ అలజడి, రాష్ట్రంలో ఆస్తి హక్కులు కాపాడవలసివున్న మాకు కంగారు కలిగించింది. అక్కడికి పోలీసులను పంపవలసి వచ్చింది. ఇప్పుడు కమ్యూనిస్టులు కొత్తవారి తొక్కుతున్నారు. భూములు వ్యవసాయం చేయనక్కర ఇప్పుడువారు రైతులకి సలహాలిస్తున్నారు.

తంజావూరు ఘటనలు

"ఈ జిల్లాను కమ్యూనిస్టులు దగ్గపటలం చేసేశారు. భూమిలస్వంతదార్లు తమచేలల్లో పంటను కోసుకోకుండా అడ్డగించారు. అయితేనే, ఆరేసివేలమంది వెళ్ళడం చేను కోసుకుపోవడం జరిగింది. తంజావూరు, మన్నార్గుడి, మాయావరం తాలూకాలు మూడూ ఈ విధమైన కల్లోలాలకి గురి అయినాయి. రివెన్యూమంత్రి ఆ ప్రదేశాలు చూచి రిపోర్టు నిచ్చారు. రైతులకు, భూస్వాములకు మధ్య రాజీ కుదర్చడానికై ప్రభుత్వం రాఘవమీనన్, భాష్యంగార్లను పంపింది. అక్కడున్న ఒక కమ్యూనిస్టు నాయకుడు ఒక మంత్రిని తూలనాడినా, పని సానుకూలం చేయడానికై మంత్రి ఓర్మి వహించారు. కాని లాభం లేకపోయింది. కమ్యూనిస్టుల భయంవలన బయటవూరి నుంచి జమీందారుసాయంతెచ్చుకున్న ఇద్దరు సేవకులు చంపివేయబడ్డారు.

"కమ్యూనిస్టులుగాని, మరొకరుగాని యితరుల ఆస్తులు స్వాధీనం చేసుకొని ప్రభుత్వాన్ని సాగకుండా చేయదలచుకుంటే చూస్తూ ఊరుకోబడదు.

మలబారు స్థితిగతులు

"ప్రజలను ఆస్తులను సంరక్షించలేని ప్రభుత్వం ఒక్కరోజుకూడా వుండకూడదు.

"మలబార్‌లో కమ్యూనిస్టులు పోలీసులతో ముఖాముఖి తలపడ్డారు. కార్మికమంత్రి మలబారు పర్యటనం చేసివచ్చి అక్కడ కమ్యూనిస్టులు తవ్వుకున్న కందకాలను చూచివచ్చారు. అక్కడ అడవులు, కొండలు వుండడంచేత పోరాటానికి ఆ ప్రదేశం ఎంచుకున్నారు.

కామ్రేడ్ వెంకటేశ్వర్లు:- పోరాటాలలో చచ్చిపోయిన పోలీసులెందరు?

ప్రధాని:- వాళ్ళు అంత సిద్ధమైయుంటే అంతా చచ్చేవారు. కాని, ఇక్కడ పోలీసులే వారిని కొండలమీదికి తరిమికొడుతున్నారు.

"జిల్లాలలో కల్లోలాలు ప్రారంభించడం, అక్కడనుంచి విచారణజరపాలని మద్రాసు వచ్చి కూర్చోవడం మొదలుపెట్టారు కమ్యూనిస్టులు. వాళ్ళకి లోకువకివ్వడంచేత ఇల్లా జరిగిపోతున్నదనిపించేట. దానిమీద డిక్సన్ అనే ఆఫీసరును మలబారు పరిస్థితుల విచారణకు పంపాను.

సామ్రాజ్యవాదానికి కాళ్ళులేవు

"ఉత్తర జిల్లాలోకూడా కమ్యూనిస్టులు రైతులలో కల్లోలాలు కలిగించారు. వీళ్ళకి నాలుగు పత్రికలున్నాయి. మన రాష్ట్రంలో అందులో 'దేశాభిమాని' మాప్లాలను తిరుగుబాటుకు ప్రోత్సహించింది.

కామ్రేడ్ వెంకటేశ్వర్లు:- సామ్రాజ్యవాదుల ఎత్తులను ఎదుర్కోమని వ్రాసింది.

ప్రధాని:- సామ్రాజ్యవాదం అని మహా చులకనగా చేస్తున్నారు. సామ్రాజ్యవాదానికి కాళ్ళూ, చేతులూ లేవు. ఆపేరుతో ప్రతివారిమీదా దాడిచేస్తున్నారు. ఈ పత్రికలు చాలా కల్లోలం కలిగిస్తున్నాయి."

ప్రధాని యిక్కడ డిక్సన్ రిపోర్టునుంచి కొన్నివాక్యాలు చదివారు.

"ప్రజా నాయకులు జైళ్ళలోవుండగా గ్రామాలలో తీవ్రంగా ప్రచారంచేసి ప్రజలను తప్పుదార్లు పట్టించారు. ఎన్నికలలో నెగ్గుతామనుకున్నారు. ఓడిపోయాక ప్రభుత్వాన్ని బెదిరించడం ప్రారంభించారు. ఇప్పటికీ బెదిరిస్తున్నారు. ఈ బెదిరింపులకు లొంగేవాళ్ళమైతే దేశమెన్నడో మసిఅయిపోయి వుండేది.

"అనేకచోట్ల ఇళ్ళు, పంటలు తగులబెట్టారు." అంటూ ప్రధాని కొన్ని ఫోటోలు చూపించారు. కొన్నివుత్తరాలు చదివారు.

"జీతాలు హెచ్చించినా, ఇతర సౌకర్యాలనిచ్చినా దానిని వుపయోగించుకొని కొత్త కొత్త పేచీలు కల్పిస్తూన్నారు. రైతు సంఘాల మూలంగా ఒక జిల్లానుంచి ఎగుమతి అయ్యే ధాన్యం మూటికి 30 వంతులు పడిపోయింది. భూదస్తవిధానాన్ని అవలంబిస్తున్నారు. మిరాశీదార్లను నాశనం చేయ

(మిగతా 4 వ పేజీలో)

వైస్రాయి చేతిలో ఆర్డినెన్సు అధికారం

న్యూఢిల్లీ, జనవరి 30

1947 జనవరి 29 న వైస్రాయి ఒక కొత్త ఆర్డినెన్సును ప్రకటించారు. చీఫ్ కమీషనర్ల ప్రావిన్సెస్‌కి (కూర్గు, ఢిల్లీ, బెలూచిస్థాన్, అజ్మీర్ - మార్వారా, నికోబార్‌దీవులు) అనవసరమైన సంగతులు వ్యాపించకుండా అదుపులో వుంచడానికై ఈ ఆర్డినెన్సు ప్రకటించబడిందట.

"ఆ రాష్ట్రాలలో వివిధవర్గాల ప్రజలమధ్య శత్రుభావం వ్యాపింపచేసే రచనలను అదుపులో వుంచడానికి, నిషేధించడానికి ఈ ఆర్డినెన్సు అధికారం ఇస్తుంది." అటువంటి రచనలు ప్రకటించబడకముందే "సెన్సారు చేయడానికి" అధికారం ఇస్తుంది, "అటువంటి వాఙ్మయం బయటనుంచి తీసుకురాకుండా నిషేధించేటందుకు, అల్లాచేస్తే శిక్షించడానికి" అధికారం ఇస్తోంది.

'ఈ అరెస్టులు సోదాలు కాంగ్రెసు విధానానికి పూర్తిగా విరుద్ధం'

— రాష్ట్రకాంగ్రెసుసభ్యుని ఖండన

'ఇటువంటిచర్య ఏప్రభుత్వం చేసినా ప్రతి స్వాతంత్ర్య కాముకుడూ ఖండించాలి'

— లీగు శాసనసభ్యుడు

కాకినాడ, జనవరి 30

రాష్ట్రకాంగ్రెస్ సభ్యుడు మల్లపణిశాస్త్రి గారిలా వ్రాస్తున్నారు:

మద్రాసురాష్ట్ర మంతటను కమ్యూనిస్టుల అరెస్టులు, సోదాలు, విచారణలేకుండ వందల కొలది నిర్బంధములు, కాంగ్రెసు పాలసీకి పూర్తిగా వ్యతిరేకమని చెప్పకతప్పదు. 1942 ఉద్యమములో బ్రిటిష్‌వారి ప్రవర్తనకు నేటి మద్రాసు కాంగ్రెసు ప్రభుత్వ చర్యకును భేదము స్వల్పము. పండా కౌతప్ప స్వతంత్ర సముపార్జన విషయములోగాని, సామాన్య ప్రజలలో రాజకీయచైతన్యము కలిగించుటలో గాని కమ్యూనిస్టులకృషి అశేషింపతాలము. సాధారణ శాసనములు చాలనంత విపరీత పరిస్థితి ఏమియు లేనిదే పౌరసత్వ హక్కులను శూన్యపరచు ఈ ఆర్డినెన్సును అమలు పరచుట కాంగ్రెసుప్రభుత్వమునకుతగనిపని. మద్రాసు ప్రభుత్వము దూరదృష్టితో పునర్విమర్శించి నిర్బంధితులను విడుదల చేయుదురని తలచెదను. కాంగ్రెసు వారందరును ఈ విషయమై ప్రభుత్వముపై తగినవత్తిడిని తెచ్చుట అవసరము.

లీగ్ ఎమ్. ఎల్. ఎ. ఖండన

గుంటూరు, జనవరి 24

జనాబ్ యమ్. ఏ. సలామ్‌గారు (యం. యల్. ఏ) క్రింది ప్రకటన చేస్తున్నారు.

"ప్రజాప్రభుత్వం అనబడే నేటి మద్రాసు ప్రభుత్వం తొందరపాటుతనంగా ఆర్డినెన్సును జారీచేయడమూ, అదికూడా 'ప్రజారక్షణ' పేరిట చేయడమూ నేటి పత్రికలలో చదివి విభ్రాంతుడనయ్యాను.

"కాంగ్రెసు ప్రభుత్వానికి ఎంతటిపతనం! ఏ ప్రభుత్వమూ ఆర్డినెన్సులను ఉపయోగించరాదని, సమయా సమయాలన్నిటిలో కాంగ్రెసు ప్రబోధం చేస్తూవచ్చింది. కాని ప్రజాస్వామిక వ్యతిరేకమైన యీ ఆర్డినెన్సును ప్రయోగించడంతో, నేడు అధికారంలో వున్న కాంగ్రెస్ ప్రభుత్వం తాము ప్రభుత్వంలో లేనప్పుడు ప్రచారంచేసిన పవిత్రప్రబోధాలను మరచిపోయినట్లు కన్పిస్తోంది.

"ఇటువంటి చర్యలవల్ల పౌరహక్కులు ధ్వంసం చేయబడతాయని వేరే చెప్పనక్కరలేదు. ప్రభుత్వం యీ విషయాన్ని ఎంత వేగంగా గ్రహిస్తే అంత మంచిది. ఇటువంటి చర్య యే ప్రభుత్వం చేసినా, స్వాతంత్ర్యాన్ని ప్రేమించే ప్రతి పౌరుడూ ఖండించవలసి వుంటుంది."

[జనాబ్ సలాంగారు పంపిన పై ప్రకటన మాకు వెంటనే అందినప్పటికీ, పోలీసు సోదాల సమయంలో వెరజిమ్మబడిన పైల్సులో కలిసిపోయి యిప్పటివరకూ కనిపించలేదు. అందుచేత యిప్పటివరకూ ప్రకటించలేనందుకు చింతిల్లుతున్నాం. సం]

కాంగ్రెసు మంత్రులకు అప్రతిష్ట

కామ్రేడ్ ముజఫర్ ఖండన

కలకత్తా, జనవరి 29

అఖిలభారత కిసాన్‌సభ అధ్యక్షులు ముజఫర్ అహమ్మద్‌గారు ఈ క్రిందిప్రకటన చేస్తున్నారు:

"ఆంధ్ర, తమిళనాడు, మలబారులలో కిసాన్‌సభపై మద్రాస్ ప్రభుత్వం దండయాత్ర ప్రారంభించింది. అఖిలభారత కిసాన్ సభ సహాయకార్యదర్శి కామ్రేడ్ ఇ. యమ్. యస్. నంబూద్రిపాద్ అనారోగ్యంతో పడివుండగా అరెస్టుచేయబడ్డారు. మలబారు కిసాన్‌సంఘం ఆఫీసుమీద సోదాచేసి రికార్డులు పట్టుకుపోయారు. సెంట్రల్ కిసాన్ కౌన్సిల్ సభ్యులైన కామ్రేడ్ నండూరి ప్రసాదరావుగారిని కూడా అరెస్టు చేశారు. మద్రాసులో కాంగ్రెస్ మంత్రులు అధికారంలోవుండగా ఈ విధంగా జరగడానికి అసమ్మతితెలుపుతున్నాను. ఇటువంటి పనుల వలన రైతులకు, వారిఆర్థిక పోరాటాలకు నష్టం కలగడం మాత్రమేకాదు; మంత్రివర్గం రైతులలో అప్రతిష్ఠపాలుకాగలదు.

"ఆంధ్ర, తమిళనాడు, మలబారులలోగల రైతు సంఘాలన్నీ ఏకకంఠంతో ఈ చర్యలను ఖండించి తమ నాయకులను విడుపించుకోవాలనీ, తమ పోరాటాలను అణచి వేసేటందుకై అధికారులుచేస్తున్న ప్రయత్నాలను అరికట్టవలసిందని కోరుతున్నాను."

రమేష్‌చంద్రపై కేసు తీయరట

బొంబాయి, జనవరి 30

'పీపుల్సు ఏజ్' సంపాదకవర్గానికి చెందిన రమేష్‌చంద్రను కేసునుండి తొలగించాలని పెట్టిన పిటీషను బొంబాయి చీఫ్ ప్రెసిడెన్సీ మాజిస్ట్రేట్ త్రోసివేశారు. 'అపరేషన్ ఎసైలం' అనే పేరుతో వ్యాసాలు వ్రాసినందుకై జనవరి 14 న కామ్రేడ్ రమేష్‌చంద్ర అరెస్టుచేయబడి, జామీనుమీద విడుదలయారు.

14 వ తేదీన పోలీసులు కమ్యూనిస్టుపార్టీ ఆఫీసునుండి తీసుకువచ్చిన రికార్డులను తమకు తిరిగి యిప్పించాలనే పిటీషన్‌మీద కేసుకు సంబంధించని కొన్ని రికార్డులను కమ్యూనిస్టులకు తిరిగి వాప్పచెప్పాలని ఆయన తీర్పు చెప్పారు.

శాస్త్రపరిశోధనపై మిలిటరీ పెత్తనం పనికిరాదు

హేగ్, జనవరి 29

"శాస్త్ర పరిశోధన వివరాలను ఒకదేశం వారు ఇంకొకరికి స్వేచ్ఛగా ఇచ్చిపుచ్చుకోవడాన్ని, మిలిటరీ కారణాలతో అరికట్టడం కూడదు. అలా అరికడితే ప్రపంచ శాంతి భద్రతలు ఎన్నటికీ లభించవు," అని శాస్త్ర పరిశోధక సంఘాల అంతర్జాతీయ కమిటీ వారు ఏకగ్రీవంగా తీర్మానించారు.

ప్రజాశక్తి

1947 ఫిబ్రవరి 1 : శనివారం

ఆర్డినెన్సుకు ప్రకాశంగారి సమర్థన

రైతు కూలీ ఉద్యమాలపై దాడి

30 వ తేదీన మద్రాసు అసెంబ్లీలో ప్రధాన మంత్రి శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు గారు పోలీసు నిర్బంధ చర్యలను, కొత్త ఆర్డినెన్సునూ సమర్థించుతూ ఉపన్యసించారు. "రాష్ట్రంలో అనేక ప్రాంతాలలో రైతుల పోరాటాలను రెచ్చగొడుతున్నారనీ, తీవ్రత లేకుండా చేస్తున్నారనీ" కమ్యూనిస్టులను ప్రకాశంగారు దుమ్మెత్తి

టిలో ప్రభుత్వ అధికారులు, పోలీసులు జమీందారుల పక్షం వహించుతున్నారు. సాగుచేసే రైతులపై 144 సెక్షన్ జారీచేసి భూమిలో ప్రవేశించరాదంటున్నారు. రైతులు చెమటోడ్చి పండించిన పంటను జమీందారులకు అప్పగించడానికి కుట్రచేస్తున్నారు. తాము సాగుచేసే భూమిని, పండించిన పంటను రక్షించుకోవడానికి రైతులు పోరాడు

యస్ ఐ ఆర్. రైల్వే సమ్మె సందర్భంలో జరిగిన పోలీసు అఘాయిత్యాలు ప్రజలంతా ఎరిగిన విషయమే.

అదేవిధంగా ఆంధ్రదేశంలో గుంటూరు పొగాకు కార్మికుల సమ్మె, రాష్ట్రంలోని ... కార్మికుల సమ్మె, ఏలూరు ... కార్మికుల సమ్మె వగైరా అనేక సందర్భాలలో పోలీసుదౌర్జన్యాలు జరిగాయి. ఈ సమ్మెలన్నీ కరువుభత్యం కోసం, ... జీవితావసరాలకోసం జరుగుతున్న సమ్మెలు. కార్మికులు అన్నం అడుగుతుంటే ప్రతిచోటా పెట్టుబడిదారుల పక్షాన చేరిన పోలీసుల తుపాకీకాల్పులు ప్రత్యక్షమవుతున్నాయి.

కార్మికోద్యమాన్ని కమ్యూనిస్టులు నడుపుతున్నారు. ప్రకాశంగారు సమర్థించుతున్న కొత్త ఆర్డినెన్సు కమ్యూనిస్టులను విచారణ లేకుండా జైళ్లలో పెడుతూంటే అధిక లాభాలు గుంజుతూ ప్రజలను పీడించుచున్న పెట్టుబడిదారులకు వినియోగపడుతూంది.

దొంగ వ్యాపారులకు సంతోషం


కంట్రోలు ధరకు ప్రజలందరికి వస్తువులు సప్లయిచేయాలని కమ్యూనిస్టులు ఆందోళన

గవర్నరుగారి పొగడ్తలు

కర్తవ్యం

... తున్న ప్రజా వ్యతిరేక పాలసీకి గొప్ప వ్యాఖ్యానం. బ్రిటీషు గవర్నరు, వారి సతి ఆనందించుతున్నారు. నిజమే! కాని యీపాలసీవల్ల మద్రాసు రాష్ట్రంలో స్త్రీలు,

... జంపచాలని కోరుతాము. ప్రజాక్షేమానికి, స్వాతంత్ర్యోద్యమానికి విరుద్ధమైన ఈ "ప్రజా రక్షణ" ఆర్డినెన్సును రద్దుచేయడం వారి కర్తవ్యం.



'ఖలునకు నిలువెల్ల విషము'

'జన్మభూమి' పత్రిక నైజం

"దేశంలోని శాంతిభద్రతలు కాపాడేందుకు నిరంకుశులైన బ్రిటీషు బ్యూరాక్రేటులు ఆర్డినెన్సులను ఆశ్రయించారంటే ఆశ్చర్యపడ వలసిన పనిలేదు" "ప్రజా ప్రభుత్వంలో నిరంకుశ నిర్బంధ విధానములకు తావుండుటకు వీలులేదు."

"ముల్లుతోనే ముల్లుతీయాలి" అని దేశమంతటా జరుగుతున్న పోలీసుల ఘాతుక చర్యలను బలపరచింది.

బ్రిటిష్ సామ్రాజ్యవాదులతో పోరాటంలో "సత్యం - అహింస" మంత్రాలు వల్లించే

బ్రిటిష్‌వాళ్ల వాదనే

ఎస్టేటుల ల్యాండు బిల్లు

హక్కులన్నీ వుంచుకోవాలని జమీందార్ల తహతహ

బెజవాడ, జనవరి 31

ఆంధ్రరాష్ట్ర రైతుసంఘ కార్యవర్గసభ్యులు శ్రీ. వి. కృష్ణారావుగారి దిగువ ప్రకటన చేస్తున్నారు:

ఈ నెల 24 వ తేదీన వెంకటగిరి రాజా గారి అధ్యక్షతను మద్రాసులో సమావేశమైన జమీందార్లసంఘం మద్రాసు ప్రభుత్వం ప్రతిపాదించిన ఎస్టేటుల్యాండు రివిన్యూబిల్లువల్ల తమపవిత్రహక్కులకు భంగంకల్గుతోందని, ఈబిల్లు శాశ్వతశిస్తు నిర్ణయానికే వ్యతిరేకమనీ, జమీందార్లు వ్యవసాయాభివృద్ధికి తోడ్పడతారనీ వితండవాదనలు చేస్తూ ప్రస్తుత బిల్లు ఉపసంహరించవలెనంటూ తీర్మానించింది.

యని అన్నారు ... దీనాలాపాలు పెరుగుతున్నా వీరి రాతిగుండె కరగలేదు. వెనుకటికి రోము తగలబడుతుంటే, నీరో చక్రవర్తి ఫిడేలు వాయిద్యంలో మునిగిపోయాడట. అధికారోత్పత్తికై ప్రతివారు కొద్దో గొప్పో కృషిచేస్తుంటే ఈ మహానుభావులు లక్షలు ఎకరాలు బంజరుగా అట్టిపెట్టారేగాని చేరెడు నేలనైన తాము సాగుక్రిందికి తీసుకురాలేదు. ఇతరులకు సాగుకివ్వలేదు. వ్యవసాయానికి అతిముఖ్యమైన బలాధారాలను మరమ్మతు చేయించిన పాపానపోలేదు. ఏటికి 26 లక్షలు పైగా శిస్తు వసూలుచేసే విజయనగరం మహారాజావారు సంవత్సరానికి 2 లక్షలనైనా జలాశ్రయాల అభివృద్ధికి ఖర్చుపెట్టలేదు

ప్రజాభిప్రాయాన్ని తృణీకరించడం ప్రకాశంగారికి తగదు!

నిరంకుశశాసనాన్ని ఖండిస్తూ సభలు, ప్రదర్శనలు, తంతులు, ప్రకటనలు

రాష్ట్రంలో కమ్యూనిస్టు, కార్మిక, రైతు నాయకులమీద నిరంకుశ ఆర్డినెన్సును ప్రయోగించడాన్ని, తీవ్రంగా ఖండించుతూ, వెంటనే అరెస్టుకాబడిన నాయకులను విడుదల చేయవలసిందిగా కోరుతూ ఈ క్రిందివారు ప్రధాన మంత్రికి తంతులు పంపించారు.

(1) బెంగుళూరు తోళ్ళ కార్మికులు

(2) శ్రీమతి మోటూరి ఉదయం అధ్యక్షురాలు, ప్రథమ ఆంధ్ర మహిళాసభ ఆహ్వాన సంఘం, గుంటూరుజిల్లా మహిళాసంఘం.

(3) నిడమోలు రైతుసంఘం

(4) " వ్యవసాయకూలీసంఘం

(5) మంత్రిపాలెం రైతుసంఘం

(6) వీరాయలంక రైతుసంఘం

(7) దుగ్గిరాల మహిళాసంఘం

(8) " రైతుసంఘం

(9) " కమ్యూనిస్టుపార్టీ

(10) " వ్యవసాయకూలీసంఘం

(11) తిలక్ నగర్ యువజనసంఘం (బెజవాడ)

(12) దత్తునగర్ యువజనసంఘం

(13) విద్యాధరపుర యువజనసంఘం

(14) శ్రీ అల్ల సింహాద్రి (బెజవాడ)

(15) తాతిపాముల సూర్యనారాయణ (బెజవాడ)

ఈ నిరంకుశ ఆర్డినెన్సు ఉన్న కొద్దిపాటి స్వాతంత్ర్యాన్ని హరించుతోంది

గుంటూరు, జనవరి 24

శ్రీ యస్. వి. యల్. నరసింహం బి. యె. బి. యల్. (అడ్వకేటు; గుంటూరు) గారు యిలా పత్రికా ప్రకటన చేస్తున్నారు:

మద్రాసు ప్రభుత్వం జారీచేసిన "ప్రజా శాంతి రక్షణ ఆర్డినెన్సు" పౌరపత్యహక్కులన్నింటిమీద ఒక పెద్దదాడి. కాంగ్రెసు మంత్రివర్గం యిల్లాంటి నిరంకుశ ఆర్డినెన్సును ప్రవేశపెట్టడం, చాల విచారకరమైనవిషయం.

ఈ ఆర్డినెన్సు వ్యక్తులకు మరింత స్వాతంత్ర్య హక్కులను కలిగించకపోవడమే గాక ఉన్న కొద్దిపాటి వ్యక్తి స్వాతంత్ర్యాన్ని హరించుతోంది. మరిన్ని సంపాదించుకోవాలంటే ప్రజలకు మేలు కలుగజేయాలి. అంతేకాని నిర్బంధాలకు దిగడం వలనకాదు.

కాంగ్రెసు నాయకులు తమ తప్పును దిద్దుకొని వెంటనే ఆర్డినెన్సును ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను.

రైల్వే కార్మికనాయకులను విడుదల చేయాలి

రాజమండ్రిలో యీ నెల 28 వ తేదీ యం. యస్. యం. రైల్వే ఎంప్లాయీస్ యూనియన్ రాజమండ్రి బ్రాంచి అత్యవసర కార్యనిర్వాహకవర్గ సమావేశం జరిగింది. అందులో నాయకుల అరెస్టుకు తమ తీవ్ర అసమ్మతిని తెలుపుతూ, యూనియన్ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ కె. యల్. నరసింహంగారిని, యితర కమ్యూనిస్టునాయకులను వెంటనే విడుదలచేసి, జారీచేసిన నిరంకుశ ఆర్డినెన్సును ఉపసంహరించుకోవలసిందిగా కోరుతూ తీర్మానించారు.

తమ నాయకులైన కె. యల్. నరసింహం గారి విడుదలకొరకు తగిన కార్యక్రమము రైల్వే కార్మికులకు యివ్వవలసిందిగా అఖిలభారత యూనియన్ అధ్యక్షులైన

... నెన్సును రద్దుచేసుకోవాలి" మొదలగు నినాదాలతో ప్రదర్శనాలు చేసి, బహిరంగసభ జరిపారు. సభలో రైల్వేకార్మిక నాయకులు కామ్రేడ్సు మిర్జుమ్, గౌను మొహిద్దీన్ సుందరమూర్తి మొదలగువారు ఆర్డినెన్సును, కార్మిక, కమ్యూనిస్టు నాయకుల అరెస్టును తీవ్రంగా ఖండించుతూ ఉపన్యసించారు. సభలో కాంగ్రెసు, కమ్యూనిస్టు, ముస్లింలీగువారలు పాల్గొన్నారు.

రైల్వేకార్మిక నాయకులైన అనంద నంబియార్, కె. యల్. నరసింహంగార్లను, యితర ప్రజానాయకులను వెంటనే విడుదల చేయవలసిందిగా కోరుతూ ఏకగ్రీవంగా తీర్మానించారు.

బిట్రగుంట, బ్రాంచి కార్యవర్గంసమావేశమయి, కార్మికనాయకుల అరెస్టులను ఖండించుతూ, కేంద్రశాసనసభలో రైల్వే కార్మికుల నాయకుల విడుదలకొరకు అత్యవసర తీర్మానం తీసుకొనిరావలసిందిగా శ్రీ గురుస్వామిగారిని కోరారు.

అరెస్టులకు అసమ్మతి ప్రదర్శనాలు

పిఠాపురం, జనవరి 26

రాష్ట్రమంతటా ప్రకాశం మంత్రివర్గ హయాంలో జరిగిన దాడులు, సోదాలు అరెస్టులపట్ల నిరసన ప్రకటిస్తూ కమ్యూనిస్టు పార్టీ, యువజనసంఘం, పంచాయతీవర్కర్సు నేడు ప్రదర్శనం జరిపారు. సాయంకాలం జరిగిన బహిరంగసభకు శ్రీ రావు సత్యనారాయణరావుగారు అధ్యక్షత వహించారు. అరెస్టుచేసిన నాయకులను వెంటనే విడుదల చేయాలని తీర్మానాలు చేశారు.

అత్తిలిలో

అత్తిలి, జనవరి 26

అత్తిలి మునిసిపల్ వర్కర్సు, వ్యవసాయ కూలీలు యువజనసంఘం, కమ్యూనిస్టుపార్టీల అధ్వర్యాన కాంగ్రెసు నిర్బంధ విధానాన్ని నిరసిస్తూ ఇక్కడ బ్రహ్మాండమైన ప్రదర్శనం జరిగింది. తరువాత జరిగిన బహిరంగసభలో కాంగ్రెసు మంత్రివర్గము 144 సెక్షన్ జారీచేయడం, కేసు విచారణలేకుండా ప్రజానాయకులను డిటైన్ చేయడం స్వాతంత్ర్య ప్రియులెవ్వరు హర్షించరని వెంటనే నాయకులను విడుదలచేయాలని తీర్మానించారు.

విద్యార్థి కాంగ్రెసు నాయకుడు పి. జయరాంగారి ఖండన

గుడివాడ, జనవరి 30

బ్రిటిష్ సామ్రాజ్యవాదుల వలలోపడి కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్డినెన్సు పాలనకు పూనుకోవడం శోచనీయం. కాంగ్రెస్ ప్రభుత్వం సాగిస్తున్న ఈ నిర్బంధవిధానం సామాన్య పౌరహక్కులను ధ్వంసము చేయడమేగాక సామ్రాజ్యవాదులకు స్వస్తి చెప్పే భావిభారత విప్లవానికే దెబ్బ కొడుతుంది. కాబట్టి కాంగ్రెసు ప్రభుత్వం వెంటనే ఆర్డినెన్సులను రద్దుచేస్తూ అరెస్టు చేసినవారిని విడుదల చేయాలని కోరుతున్నాను.

ప్రకటన

'ప్రజాశక్తి' డైరీలకూ, కేలండర్లకూ ఆర్డర్లువస్తూన్నాయి. ప్రచురించినవన్నీ అయిపోయినాయి. కాబట్టి, ఎవరూ ఆర్డర్లు పంపవద్దని మనవి.

"ప్రసూతి-శిశుపోషణ" అనే పుస్తకం

ఇద్దరుకూలీల మరణం 9 మందికి గాయాలు

వ్యవసాయకళాశాల నిర్మాణంలో

బాపట్ల, జనవరి 28

నేటి ఉదయం వ్యవసాయకళాశాల నిర్మాణంలో పనిచేస్తున్నప్పుడు ప్రమాదముజరిగి సత్తిరాజు, జోగిరాజు అనే యిద్దరు కూలీలు మరణించారు. తొమ్మండుగురు కూలీలకు గాయాలు తగిలాయి. తగు నష్టపరిహారం యివ్వాలని కార్మికులు ఆందోళన చేస్తున్నారు.

షామైకా కార్మికులకు బిచ్చపు బోనసు

మైకా కార్మికనాయకుని ప్రకటన

గూడూరు, జనవరి 28

గూడూరు మైకా కార్మికసంఘ కార్యదర్శి సి. సి. సుబ్బయ్యగారు క్రింది ప్రకటన చేస్తున్నారు:

సైదాపురంఫిర్కా షామైకాగనిలో పనిచేస్తున్న కార్మికులు కూలీరేట్లు పెంచమని, 4 మాసాల క్రితం అడుగగా, బోనసు ఎక్కువ చేస్తామని మేనేజరు హామీ ఇచ్చారు. కాని మామూలు ప్రకారం జీతాల వారికి సగము ఒక మాసం చొప్పున, రోజు కూలీలకు నెలకు 1 రోజు చొప్పున ఈ సంవత్సరం బోనసు ఇచ్చారు. మొత్తం 600 మంది కార్మికులకు బోనసుగా ఇచ్చిన 3 వేల రూపాయలలో, 16 మంది నెలజీతాల కార్మికులకు 800 రు ఇచ్చారు, మిగతా 584 మంది రోజు కూలీలకు రు. 2200 ఇచ్చారు. అంటే ఒక్కొక్క కార్మికునికి, సంవత్సరానికి రు. 3-12-0 గిట్టిన దన్నమాట.

సంవత్సరంకు 10 లక్షల రూపాయలు లాభంపొందే యజమానులు కపీవం ప్రక్కగనులలో యిచ్చేప్రకారమైనా జీతాలవారికి 3 నెలలజీతం బోనసు, దినకూలీలకు నెలకు 3-0-0 నుంచి 1-0-0 వరకు అనగా ప్రతి కూలివానికి 36-0-0 నుంచి 12-0-0 వరకు బోనస్‌గాయివ్వకపోవడం శోచనీయం.

మోటారు కార్మికులకు ఒకనెలజీతం బోనసు

కాకినాడ, జనవరి 28

వెంకటేశ్వర కంపెనీలో సుమారు వంద మంది వర్కర్లవరకూ పనిచేస్తూ వున్నారు. క్రితం సంవత్సరం వీరికి సగంజీతంమాత్రం బోనసుగా యివ్వబడింది. ఈ సంవత్సరం కూడా కంపెనీవారు అలాగే యివ్వాలను కున్నారు. కాని, వర్కర్లంతా ఐక్యతతో నిలబడి, ఒకనెలజీతం బోనసు యివ్వాలని పట్టుబట్టేరు. కంపెనీ యజమానులు వర్కర్ల కోరికను ఒప్పుకొనకతీరినదికాదు. నెలజీతం బోనసుగా యజమానులు వర్కర్లందరకూ యిచ్చారు.

ఫ్యాక్టరీ కార్మికుల సమ్మె

పోలీసు బందోబస్తుతో బెదరింపులు

ఏలూరు, జనవరి 28

ఏలూరులో 22 నుండి ప్రారంభమైన ఫ్యాక్టరీ కార్మికుల సమ్మె విజయవంతంగా సాగుతూవుంది. 144 సె. అమలులో ఉన్న

తెలంగాణాలో భారత సేనలు వెనక్కి రప్పించాలి

కేంద్ర శాసనసభలో అడ్జర్న్ మెంటు తీర్మానం

న్యూఢిల్లీ, జనవరి 30

"హైద్రాబాదు సంస్థానంలోని నల్లగొండ జిల్లా ప్రజలపై దాడులు చేయడానికై సంస్థాన సైన్యాలతో పాటుగా వుపయోగించబడుతూన్న భారత సేనా దళాలను పిలిపించవలసిన అవసరం వుంది. ఆ జిల్లాలో 35 రోజులలో 31 గ్రామాలపై దాడిచేసి 16 గురిని చంపారు. 300 మందిని గాయపరిచారు. 1500 మందిని అరెస్టుచేశారు."

అంటూ కేంద్రశాసనసభ్యులు సర్. విజయా ఒక అడ్జర్న్ మెంటు తీర్మానం పంపారు.

ఆయనయే మరొక తీర్మానంలో "పాలస్టయిన్‌కు పంపిన 21వ ఇండియన్ కాల్బల సైన్యాన్ని పంపించడం" మీద చర్చించాలన్నారు. "ఈ సైన్యాన్ని భారతప్రజల అభీష్టాలకు విరుద్ధంగా పాలస్టయిన్‌లో బ్రిటిష్ ప్రభుత్వం ఉపయోగించవచ్చును." అని ఆయన తీర్మానంలో వివరించారు.

లీగ్ వర్కింగ్‌కమిటీ సమావేశం

పంజాబ్ పరిస్థితులు ప్రాముఖ్యంగా చర్చించారట

కరాచి, జనవరి 30

ముస్లింలీగ్ వర్కింగ్‌కమిటీ సమావేశం నిన్న సాయంత్రం 5½ గంటలకు జిన్నాభవనంలో సమావేశం అయింది. పంజాబు ప్రతినిధులు అరెస్టవడం మూలాన రాలేకపోయారు. ప్రత్యేకఆహ్వానంపైన బెంగాలు, సింధు ప్రధానులూ, తాత్కాలిక ప్రభుత్వంలోని ఆరోగ్యశాఖసభ్యుడు ఘజ్నఫర్ అలీఖాన్ హాజరయ్యారు.

పంజాబు పరిస్థితులను వివరించడానికి ఇద్దరు ప్రతినిధులను పంపమని పంజాబు లీగ్‌ను జిన్నాకోరాడు. ముంతాజ్‌దౌలతానా, ఇఫ్తికారుద్దీన్‌లను పంపడానికి పంజాబులీగ్ నిశ్చయించింది. వారుకూడాఅరెస్టుఅయ్యారు.

నిన్న రాత్రి నాల్గుగంటలసేపు వర్కింగ్ కమిటీ సమావేశమయింది. సమావేశానంతరం అఖిలిండియా లీగ్ ప్రధాన కార్యదర్శి లియాకత్అలీఖాన్, ఇలా ప్రకటించారు.

"పంజాబు పరిస్థితులను, బీహారు విషాద పరిస్థితులను పరిశీలించాం. డిసెంబర్ 6వ తేదీ ప్రభుత్వ ప్రకటనను, అఖిలిండియా కాంగ్రెస్ కమిటీ తీర్మానాన్ని చర్చించాము. తిరిగి రేపు చర్చించుతాము."

ఇవాళ చర్చలలో రాజ్యాంగ నిర్మాణసభ విషయమై వర్కింగ్ కమిటీ ఒక నిర్ణయానికి వచ్చినట్లు స్పష్టపడుతుంది. అందరి అభిప్రాయాలను గుదిగ్రుచ్చి ఒక తీర్మానరూపంలో రేపు లియాకత్అలీఖాన్ పెడతాడట.

ముస్లింలీగ్ వర్కింగ్ కమిటీ ప్రముఖ నాయకులు బహిరంగంగా ఏ.ఐ.సి.సి. తీర్మానంపై చాటిన అభిప్రాయాలే తీర్మాన రూపంలో వస్తాయని అనుకుంటున్నారు.

వెనుకటి తీర్మానాన్ని (రాజ్యాంగనిర్మాణసభలో పాల్గొనకుండా ఉండటం) వదులుకోవడమైతే, ఒక ప్రకటనమాత్రం చేసివుండేవారనీ, తీర్మానం అవసరం లేకపోయేదని కొందరు ప్రముఖ లీగ్ సభ్యులన్నారు.

లీగ్ సభ్యులింకా ఎ. ఐ. సి. సి. తీర్మానంపట్ల అసంతృప్తిని వెలిబుచ్చుతున్నారని. గ్రూపింగు సమస్యపై బ్రిటిష్ ప్రభుత్వ వ్యాఖ్యానాన్ని కాంగ్రెస్ అంగీకరించలేదని వీరంటున్నారు.

పంజాబు పరిస్థితులను వర్కింగ్ కమిటీ తీవ్రంగా ఆలోచిస్తోంది. దానిని అఖిలభారత సమస్యతో మేళవించి నిర్ణయిస్తారట.

బీహారులో నిష్పాక్షిక విచారణ కమిటీ నియమించాలని, ముస్లిములకు రక్షణ ఇయ్యాలనీ, నేరంచేసిన మతస్థులపై ప్యూనిటివ్ పన్ను విధించాలని కోరుతూ మరొక తీర్మానం పెట్టబోతారని తెలుస్తుంది.

జనాబ్ జిన్నా, బెంగాల్ పరిస్థితులను గురించి సుహ్రావర్దీతో చర్చించాడు.

బెంగాల్‌లో గాంధీజీ పర్యటనం సహాయం చేసింది

సుహ్రావర్దీ ప్రకటన

"మొట్టమొదట గాంధీజీయాత్రతో హిందువులు గుంపులు గుంపులుగా వెళ్ళిపోవడం కాకతాళీయంగా జరిగినా, గాంధీజీ కాలినడక యాత్ర యావద్బెంగాలులో ఆత్మ విశ్వాసం కల్గించింది" అంటూ బెంగాలు ప్రధాని సుహ్రావర్దీ ఒక ప్రశ్నకు సమాధానమిచ్చారు.

సుహ్రావర్దీ ఇంకా ఇలా అన్నాడు:

"జనాభా మార్పు ఒడంబడికవల్లనే సాధ్యమవుతుంది. కాని అనేక క్రూరకృత్యాలకు గురి అయిన ప్రజలు రక్షణ కలుగుతుందనే విశ్వాసం లేక ఇతర ప్రదేశాలకు పోతున్నారు. అది తప్పదు."

గాంధీజీకి సంరక్షకులను నియమించరాదా అని ప్రశ్నించగా ఇలా అన్నాడు:

"కొంతమందిని వెంటపంపడం తప్పదు. ఏ పిచ్చివాడో, ఏ మూఢవిశ్వాసియో, గాంధీకేమైనా ప్రమాదం తెస్తే బాధ్యులెవరు?" అని జవాబిచ్చాడు.

పంజాబులో డాన్ పత్రికపై నిషేధం

లాహోర్, జనవరి 30

లీగ్ పత్రిక 'డాన్' 15 రోజులవరకు పంజాబులోకి రాకూడదంటూ "ప్రజారక్షణ ఆర్డినెన్సు" క్రింద గవర్నర్ ఉత్తరువుచేశాడు.

ఈ ఆర్డినెన్సుకు వ్యతిరేకంగా ఆందోళన చేసే వార్తలు ఆ పత్రికలో ఉండటమేనట 'డాన్' దోషం.

లీగ్‌ను అణచే ఉద్దేశ్యంలేదు

పంజాబు ప్రధాని ప్రకటన

లాహోర్, జనవరి 30

"ముస్లింలీగ్‌ను అణచే వుద్దేశ్యం మాకు లేదు. కాని పంజాబులో రాజకీయంగాను, మత విషయకంగాను కల్లోల పరిస్థితి తెచ్చిపెట్టే బెదరింపులకు లొంగం" అని పంజాబు ప్రధాని అన్నాడు.

లీగ్ పత్రికల పునః ప్రచురణ

లాహోర్, జనవరి 30

పంజాబు ప్రభుత్వం విధించిన నిషేధాలకు నిరసనగా పదిహేను రోజులపాటు తమ పత్రికలను ప్రచురించకుండా ఉండేందుకు ఇదివరలో లీగ్ నిశ్చయించింది. కాని జిన్నా సలహావల్ల తిరిగి ప్రచురించ నిశ్చయించింది. కాని ప్రభుత్వ వార్తలను, ప్రభుత్వ ప్రకటనలను 15 రోజులపాటు ఈ పత్రికలో ప్రకటించకుండా వుండేందుకు నిశ్చయించబడింది.

రాష్ట్ర రైతుసంఘ కార్యవర్గ సమావేశం వాయిదాపడింది

బెజవాడ, ఫిబ్రవరి 1

ఇటీవల మద్రాసుప్రభుత్వం జారీచేసిన ఆర్డినెన్సుకు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చాలా వరకు గురి అయ్యారు. అందుచే 5-2-47వ కార్యవర్గసభ జరుగదు.

గ్రామ, ప్రాథమిక, తాలూకా, జిల్లా రైతు సంఘాల యెన్నికలు లోగడ ప్రకటించిన ప్రకారమే జరుగుతాయి. సభ్యత్వం యిప్పటి వరకు పంపని జిల్లాలు త్వరగా పంపాలని కోరుతున్నాను.

ముక్కామల నాగభూషణం
రాష్ట్ర రైతుసంఘాధ్యక్షులు.

నిర్బంధాలపై కాంగ్రెసు నాయకుల ఖండన

కాళహస్తి, జనవరి 30

కాళహస్తి తాలూకా కాంగ్రెసు కమిటీ ప్రధాన కార్యదర్శి; చిత్తూరు జిల్లా రైతు కాంగ్రెసు సహాయకార్యదర్శి; చిత్తూరు జిల్లా జమీన్ రైతు సంఘాధ్యక్షులు పేం సుబ్రహ్మణ్యనాయుడుగారు ఇలా వ్రాస్తున్నారు:

మద్రాసు ప్రభుత్వం క్రొత్త ఆర్డినెన్సును ప్రకటించి కమ్యూనిస్టునాయకుల నొక్కుమ్మడిగా అరెస్టు చేసినదని వినగనే ఆశ్చర్యపడితిమి. ఆందోళన చెందితిమి. కాంగ్రెసు మంత్రులు ఇతర సోదరపార్టీలపై దెబ్బతీయడం కాంగ్రెసు ఎన్నికల వాగ్దానాలకే విరుద్ధం. ప్రజా ప్రతినిధులు తెల్లగవర్నరు నిరంకుశ చర్యలకు తలఒగ్గడం సిగ్గుచేటు. సామ్రాజ్యవాదుల కుటిల రాజనీతికి మనం లొంగిపోవడమే యగును. మనలో మనకు అంతఃకలహములను కలుగజేసి భారతదేశమును తామే నిరంకుశాధిపత్యముగా ఏలవలయునను దిక్కుమాలిన తమ పాత విధానమును మనచేతనే కొనసాగించుచున్నారన్నమాట. స్వాతంత్ర్య పోరాటంలో పురోగాములైన అతివాదపార్టీల నణచు స్వవినాశకర కృత్యమునకు ప్రథమదశగా కమ్యూనిస్టుపార్టీని గురిచేయడమన్నమాట. కార్మికులను, కర్షకులను కమ్యూనిస్టులు రెచ్చగొట్టుచున్నారనే నిందారోపణ వట్టి అభూతకల్పన. వాస్తవానికి నేటి దుర్భర ఆర్థిక విధానమే కార్మిక కర్షక శాసనోల్లంఘనాలకు కారణభూతమగుచున్నది. ఈ దుస్థితి సామ్రాజ్యవాదం భారతదేశం నుండి పూర్తిగా తుడిచిపెట్టుకొని పొయ్యే లోపల పోతుందనుకోవడం కుక్కతోకను చక్కజేయగలమని భ్రమించడం. కాన దుర్భర ఆర్థిక దాస్యకారకులైన సామ్రాజ్యవాదులను మరచి, కమ్యూనిస్టులపైన బడడం విచారకరం. శాంతిని రక్షించే వుద్దేశంతో కమ్యూనిస్టుల నరెస్టుచేయుటచే వాస్తవంగా ప్రకాశంగారు ఆంధ్రదేశంలో అలజడినే కలిగించినారు. ప్రభుత్వం వెంటనే యీచట్టాన్ని రద్దుచేసి అరెస్టయిన కమ్యూనిస్టులను విడుదల చేయవలయునని కోరుచున్నాము.

నిమ్నజాతి ఫెడరేషన్ నాయకుని ఖండన

ఏలూరు, జనవరి 30

పశ్చిమగోదావరిజిల్లా నిమ్నజాతి ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి నక్కా చినవెంకయ్యగారిలా వ్రాస్తున్నారు:

కాంగ్రెసు మంత్రివర్గం అధికారంలో వుండగా ప్రకటించబడిన ఈ "ప్రజాశాంతి రక్షణచట్టం" ప్రజాజీవితాన్ని పౌరసత్వహక్కులను సర్వనాశం చేయుటయేకాదు, పీడిత ప్రజలకోసం పాటుబడే ప్రజాసేవకులకు స్వేచ్ఛనరికడుతూంది. ప్రజలను పీడించుకతింటూన్న జమీందార్లు, దొంగవర్తకులు, మిల్లు యజమానులు, భూస్వాములు తమ అక్రమదోపిడీని కొనసాగించుకోటానికి మాత్రం స్వేచ్ఛవుందిగాని వీరిఅక్రమదోపిడీని అరికట్టి ప్రజాసామాన్యముయొక్క క్షేమము కోసం పనిచేసేవారి కాళ్ళుచేతులుకట్టివేయబడి బాధించబడతారు.

దొంగవర్తకులను ఉరితీయబడటంలేదు. జమీందార్లదోపిడీని అరికట్టలేదు. లంచగొండి ఉద్యోగస్తులను శిక్షించటంలేదు. జైళ్ళలో ఈ దొంగవర్తకులను, లంచగొండి ఉద్యోగులను, అత్యాచారాలు గావించిన పోలీసు అధికారులను పెడితే చూద్దామని ప్రజా సామాన్యం ఆశించింది.

కాని కమ్యూనిస్టులు రైతుకూలి ప్రజాసేవకులు ఈవేళ రాయవెల్లూరు జైల్లో కనపడతారు. ఇది దేశభక్తులకు ప్రజాసేవకులకు ఒక పెద్దసవాల్. ఏ ప్రజలైతే కాంగ్రెస్ మంత్రులను అధికారంలోకి పంపారో, ఆ ప్రజలే ఈ సవాలును ఎదుర్కోవలసివుంది.

దక్షిణాఫ్రికా దేశస్థులను కూలీలను చేసే రాజ్యాంగం పోవాలి

శాసనసభలో బాస్నర్ తీర్మానం

కేప్‌టౌన్, జనవరి 30

దక్షిణాఫ్రికా శాసనసభలో రంగుజాతుల ప్రతినిధిగా వున్న బాస్నర్ ఈవేళ ఒక తీర్మానం పెట్టాడు.

"దక్షిణాఫ్రికా అంతరంగిక విధానాన్ని గురించి ఒక సమిష్టి నిర్ణయానికి రావడంకోసమూ, అందరికీ అంగీకారయోగ్యమై దక్షిణాఫ్రికాకు సర్వతోముఖాభివృద్ధి చేకూర్చగల రాజ్యాంగ ప్రణాళికను తయారు చేయడానికీ, దేశంలోని అన్నిజాతుల ప్రతినిధులతో ఒక మహాసభను జరపాలి. ఈ మహాసభ నిర్ణయాలను వచ్చే మిత్రరాజ్య మహాసభకు దాఖలుచేయాలి. దక్షిణాఫ్రికా పౌరులందరి జీవన ప్రమాణాన్ని, వైజ్ఞానిక స్థాయిని అందరికీ సంతృప్తికరమైన స్థాయికి అభివృద్ధి చేయడానికి రాజకీయ ఆర్థిక సహాయము చేయవలసిందని మిత్రరాజ్యసమితిని కోరాలి," అని ఈ తీర్మానం.

స్వదేశస్థులను కూలీలను చేసే రాజ్యాంగం

ఈ తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ, బాస్నర్ ఇలా అన్నాడు:

"మిత్రరాజ్యాల్లో జాత్యహంకారపోకడలు వుండకూడదు.

"దక్షిణాఫ్రికాలో యిప్పుడున్న ఆర్థిక వ్యవస్థనుబట్టి దేశంలోని ప్రజలనందరినీ, ప్రపంచాన్ని సంతృప్తిపరచగల రాజ్యాంగం తయారుకావడం అసంభవం. ఈ ఆర్థిక వ్యవస్థకు ముఖ్య ఆధారం బంగారు గనులు. వాటికి ప్రధానంగా కావలసింది స్వల్పవేతనాలతో కూలీలు. ఈ పరిస్థితి వున్నంతకాలం ఆఫ్రికా దేశస్థులకు బంగారు గనుల్లోకి కూలీలుగా పోవడం తప్ప మరొకమార్గం లేకుండా చేయాలన్న దృష్టితోనే రాజ్యాంగం సాగుతోంది.

"ఇతర సమస్యల్లో పడి ప్రపంచం దక్షిణాఫ్రికాను మరచిపోతోంది, మన ఇష్టం వచ్చినట్లు నడుచుకోవచ్చుననుకుంటే లాభంలేదు. అమెరికా వచ్చి దక్షిణాఫ్రికా యూరోపియన్లను ఆదుకుంటుందనుకోవడం కూడా వట్టి భ్రమే. అమెరికా తన గుత్త వ్యాపారాన్ని విస్తరించుకోవాలని చూస్తూంది. అలాంటప్పుడు కోటానకోట్లుగావున్న రంగుజాతి ప్రజలను దూరం చేసుకోదు.

"దక్షిణాఫ్రికాలో యూరోపియనేతర వర్గాలన్నిటిలోనూ అసంతృప్తి పొంగులువారుతూంది. ఎంతకాలం దేశం ఈస్థితిని సహించగలదు?"

విద్యార్థులపై పోలీసు నిర్బంధం

దర్బాన్, జనవరి 28

దర్బాన్‌లో శాస్త్రి కాలేజీ విద్యార్థులు ఒక సభ జరుపుకుంటుండగా పోలీసులు దాడిచేసి విద్యార్థి నాయకుల్ని సి. ఐ. డి. కార్యాలయానికి తీసుకుపోయారు.

దర్బాన్ జిల్లా యువకమ్యూనిస్టు సంఘ అధ్యక్షుడయిన యమ్. గోవెందర్, దర్బాన్ కమ్యూనిస్టుపార్టీ సభ్యుడైన ఆర్. డి. నాయుడుగార్లు కాలేజీలో ఎక్కువ విద్యాసౌకర్యాలకోసమూ, దర్బాన్‌లో ఇంకా ఎక్కువ కాలేజీలకోసమూ, షిఫ్టుపద్ధతిని అమలుజరిపి ఇంకా ఎక్కువమందికి విద్యావసతికలిగించాలనీ విద్యార్థులు ఆందోళనచేయాలని ఉపన్యసించారు. ఉపన్యాసాలు జరుగుతుండగా పోలీసులువచ్చి పై ఇద్దరినీ తీసుకుపోయారు.

కమ్యూనిజం సాకుచూపి ప్రజాసంస్థలపై టర్కీ ప్రభుత్వ నిర్బంధం

అంకారా, జనవరి 30

క్రిందటినెల టర్కీ ప్రభుత్వం కార్మిక, కర్షక, ఇతర ప్రజాసంస్థలపైనా, పత్రికా కార్యాలయాలపైన హటాత్తుగా దాడిచేసి 70 మంది ప్రముఖులను అరెస్టుచేసింది. అరెస్టయినవారిపై న్యాయస్థానంలో సక్రమంగా విచారణ జరిపించడానికి బదులు, మిలిటరీ కోర్టుల్లో విచారిస్తారట.

ఈ దౌర్జన్యాన్ని సమర్థించడానికి టర్కీ అంతరంగికశాఖమంత్రి ఈవేళ ఒక ప్రకటనచేశాడు. టర్కీలో ఒక బ్రహ్మాండమైన కుట్రసాగుతూంది. దీనిని రుజువు చేస్తూ ప్రభుత్వానికి అనేక రహస్యపత్రాలు దొరికాయట. ఈ కుట్రకు కమ్యూనిస్టులందే నట నాయకత్వం. ప్రభుత్వదాడులకు గురి అయిన సంస్థలన్నీ కమ్యూనిస్టులకు చెందినవేనట.

ప్రధాని ప్రసంగం

(మొదటిపేజీ తరువాయి)

దానికై వారు కూలీలను అటువంటి పనులకు పురికొల్పారు. కమ్యూనిస్టులు ఇతర ప్రదేశాలలోకూడా జమీందార్ల మనుష్యులను చంపకుండా వెంటనే శ్రద్ధతీసుకోవాలని నాకు ఒకరు వ్రాశారు.

తెలుగుదేశంలో మాత్రం

"బెజవాడలోని ప్రజాశక్తి ప్రభుత్వం పంపినరహస్యసర్క్యులర్లను 'సంగ్రహంగా' ప్రకటించింది. కమ్యూనిస్టులు ప్రభుత్వ శాఖలలోకూడా గూఢచారులు కలిగివుండాలని చెప్పింది.

"గుంటూరులోకూడా పరిస్థితులు విషమంగానే వున్నాయి. వెనకముందు లేకుండా ప్రజలను కొట్టారు. మునిసిపల్ పనివారు సమ్మెకు వారే మూలం. పశ్చిమ గోదావరి జిల్లాలో లంకభూములు కొన్ని బలవంతంగా ఆక్రమించుకొన్నారు. విశాఖపట్టణం జిల్లాలోని మందసా మొదలగుచోట్ల పన్నుల నిరాకరణమునే ప్రారంభించారు.

కామ్రేడ్ వెంకటేశ్వర్లు: మందసా మీకు బలమైన కేంద్రమేకదా?

ప్రధాని: ప్రభుత్వానికి బలంలేనిదెక్కడ? ఇన్ని చెప్పనక్కర్లేదు. కమ్యూనిస్టులు దౌర్జన్యాలు ప్రేరేపించి ప్రభుత్వం శాంతి భద్రతలను కాపాడడం అసంభవం చేయాలని సంకల్పించారు.

పటేల్‌తో ఆలోచించే చేశాం

"వాళ్ళు ఈ రాష్ట్రంలోనే కాదు; అన్ని రాష్ట్రాలలోనూ ప్రమాదకారులుగా తయారయ్యారు. ఈ మధ్య రాష్ట్రప్రధానులందరమూ న్యూఢిల్లీలో సమావేశమైనప్పుడు హోం మెంబరుతో (పటేల్) ఈ విషయం చర్చించాం. దేశానికి ముప్పు రాబోతూంది. అందుచేతనే ప్రభుత్వం ఈచర్య తీసుకొంది.

"ఈ ఆర్డినెన్సుస్థానంలో బిల్లును ప్రవేశపెట్టాలని మా అభిప్రాయం. త్వరలోనే దానిని సభ్యులముందు పెడతాం. దీనిని తీసుకురాక తప్పదు. లేకుంటే ప్రజల్ని చంపేస్తారు. సభ్యులు ఆ బిల్లునుచూచి, కమ్యూనిస్టుల విషయంలో తమకు కలిగిన అనుభవాలను చెప్పవచ్చును. చూడండి విద్యార్థులెల్లా అయిపోతున్నారో, క్రమశిక్షణ ఎగిరిపోతూంది. మచిలీపట్నంలో విద్యార్థులు కాలేజీని స్వాధీనం చేసేసుకొన్నారు. విద్యార్థులలో అబద్ధాలు ప్రచారం చేయబడుతున్నాయి. వీనినింక సాగనివ్వకూడదు."

కామ్రేడ్ వెంకటేశ్వర్లు:- ఒక ప్రశ్న వేస్తూ డిటెన్షనులో వున్న కమ్యూనిస్టు సభ్యుడు కామ్రేడ్ కె. అనందనంబియార్ శాసనసభలో పాల్గొనడానికి ప్రభుత్వం అనుమతిస్తుందా? అని అడిగారు.

ప్రధాని:- ఆ విషయం ఆలోచించి చెప్పాలి.

కామ్రేడ్ వెంకటేశ్వర్లు శాసనసభ జరుగుతుండగా శాసనసభ్యులు అరెస్టు చేయబడరని ప్రధాని హామీ యిస్తారా?

ప్రధాని:- శాసనసభాసభలో ఉండగానూ, శాసనసభనుంచి బయటకు వెడుతుండగానూ ఎవ్వరూ అరెస్టు చేయబడరు. కాని చట్టవిరుద్ధమైన వ్యాపారంలో పాల్గొనడం జరిగితే ఆ బాధ్యత వహించలేము.

ఈదశలో సభ్యులంతా ఫలహారాలకు లేచారు.

Edited, Printed & Published by Katragadda Rajagopala rao at the Prajasakti Press, Moghalrajapuram, Bezwada.

END OF ISSUE